
# మేనరికం

రాధిక



“ఒరేయ్ రాజా మా చెల్లెలు మంజులకు సంబంధం కుదిరిందిరా” ఎంతో ఉత్సాహంగా అన్నాడు హఠాత్తుగ అబిడ్సులో కలిసిన గోపాలం.

ఆశ్చర్యపడటం నా వంతు అయింది. క్షణంలో తేరుకుని “వెరీగుడ్ గోపాలం...... యింతకీ వరుడు ఎవరు? ఏం చేస్తున్నాడు?” అంటూ ప్రశ్నలు వేస్తుండగానే,

“ఒరేయ్ ఆగరా నాయనా: ఒకేసారి అన్ని ప్రశ్నలైతే ఎలాగురా:... అయినా ఫర్వాలేదులె. మొదటి దానికి జవాబు చెప్తే తక్కినవాటికి అక్కరలేదు.”

“అదేమిటి?” అన్నాను.

“ఎవరో కాదురా వరుడు. మనవాడే మూర్తి” ఆశ్చర్యంలోంచి తేరుకునే లోగానే.

“అరె సెవన్ వచ్చేస్తోంది. వస్తారా. మళ్ళీ కలుస్తాగా” అంటూ బస్సు దగ్గరకు పరిగెత్తాడు గోపాలం...

రాధ కబుర్లు చెప్తూ అందించిన తమలపాకు చిలకలు నములుతూంటే గతం అంతా ఒక్కసారి జ్ఞాపకం రాసాగింది.


గోపాలం మేము ప్రక్క ప్రక్క యిండ్లలో వుండేవాళ్ళం. ఇద్దరమూ ఒనమాల మొదలు డిగ్రీవరకూ కలసి చదువుకున్నాం. గుంటూరులో...మధ్యలో సెకండ్ ఫారంలో కలిసేడు మూర్తి. మొదటి క్లాసులోనే పోట్లాడుకున్న మేము. ఆ రోజునుంచే ఎంతో స్నేహితులమై చదువుకున్నాం ఒకే కాలేజీలో మేము ప్రాణ స్నేహితులము అవడానికి మా ఆర్థిక పరిస్థితులు గని. కాలు క్రింద పెట్టకుండానే అంతా కార్లలోనే తిరిగే మూర్తి ధనంగాని మాకు అడ్డుగా నిలువలేదు.

మూర్తి వాళ్లు ఎంత ధనవంతులో వాళ్ళ యిల్లే చెప్పేది. అది యిల్లు అనడంకన్నా ఒక మహారాజ ప్యాలెస్ అంటె బాగుంటుందేమో! ఎప్పుడూ ఇస్త్రీ మడత నలగని గుడ్డలలో ట్రిమ్‌గా డ్రెస్ అప్ అయి వుండేవాడు. అందులో పెదవ చిన్నప్పటి నుంచి ఎక్సర్ సైజ్ ద్వారా పెరిగాడేమో మంచి విగ్రహముతో, ఎర్రగా వుండేవాడు. ఎప్పుడూ నలుగురు వెంటవుండేవాళ్లు. కాలేజీలో వాడంటే అందరికీ యిష్టం. ధనవంతుడేకాక చదువులో కూడా ఫస్టు. ప్రతిరోజు మమ్మల్నిద్దరిని కాలేజీకి తన కారులో పిక్ చేసుకుని తీసుకుని పొయ్యేవాడు. కాలేజీ బ్యూటీ సంధ్య కూడా వీడిని చూచినప్పుడల్లా తల వంచుకునేది. ఈ విషయంలో మేము ఏమన్నా పట్టించుకునే వాడు కాదు.

ముగ్గురమూ కాలేజీ చదువులు కాగానే విడిపోయాము. గోపాలం వుద్యోగమని భాగ్యనగరము. మూర్తి బిజినెస్‌లో వాళ్ళ ఫాదర్‌కు తోడుగా వుండడానికి బెంగుళూరు వెళ్ళిపోయాడు. నేను మాత్రం ఒక్కడినే మిగిలిపోయాను గుంటూరులోనే. మా నాన్నగారి, మామయ్యల బిజినెస చూసుకుంటూ!

నా డిగ్రీ రాగానే రాధ నా జీవితంలో కష్టసుఖాలు పంచుకోవడానికి వచ్చింది. ఎంతైనా చిన్నప్పటినుంచి అనుకున్న సంబంధము. మేనమామ కూతురు. మా అత్తయ్య పచ్చుకూ అనేది రాధ అంతా మా అమ్మ పోలికేనని.

గోపాలం భాగ్యనగరంలో ఎ. జి. ఆఫీస్‌లో ఎల్. డి. సి. క్రింద చేరాడు. అన్నయ్య అక్కడ వుండటం వల్ల నేను గోపాలం తరుచు కలుసుకునేవాళ్ళం. కలసినపుడల్లా మంజుల పెళ్ళి



విశ్వకవి

చిత్రం: పి. శ్రీను, హైదరాబాద్

విషయం చెప్పేవాడు. నాకు వాడి ప్రయత్నాలన్నీ చూసి చాలా జాలివేసేది. మంజులను చూసినవాళ్ళు తప్పకుండా ఎక్కువ కట్నం అడిగేవారు. మంజుల చదువుకోలేదు. అందగత్తె అయినా కాదు. మామూలుగా వుండేది. కాని మంజుల మనస్సు వెన్నలాంటి మనస్సు. కాని, కట్నాలు లేందే చేసుకోని ఈ అణుయుగంలో ఆమె మంచి మనస్సును చూచి చేసుకునే వాడు ఎవరా అని బాధపడేవాడిని. ఎప్పటికి గోపాలం ప్రయత్నాలు ఫలించేది అని పించేది నాకు. ఈ పిల్ల పెళ్ళి ఎలాగ అయ్యేది అనిపించేది నాకు.

మరి అలాంటి మంజులను మూర్తి చేసుకుంటానంటె చాలా ఆశ్చర్యంగా వుంది నాకు. బెంగుళూరులో బిజినెస్ మాగ్నెట్ శేషగిరిరావ్ కొడుకు. ఏడాదికో కారుమార్పు. నిముషానికో సూటుమార్పు రెండేళ్ళకొకసారి ఫారిన్ వెళ్ళివచ్చే మూర్తి. ఏ కోటీశ్వరుడో గాని అందుబాటులో వుండని మూర్తికి నాలుగు ఎల్. డి. సి. చెల్లెలుతో పెళ్ళి అంటె నిజం అనిపించటం లేదు నాకు. పోనీ అందం చూసి చేసుకుంటున్నాడంటే అది లేదు కదా మంజులకు.....

మా వూరి షుగర్ ఫ్యాక్టరీ మానేజింగ్ డైరెక్టర్ రావ్ గారి ఏకైక పుత్రిక కుందనపు బొమ్మలా వుండి, చదువువాళ్ళ గుండెల్లో మండే మాపులతో వూళ్ళోని కుర్రకారుకు కబుర్లు చెప్పుకునేలావుండే లలను రావ్‌గారు కొన్ని లక్షల కట్నం యిస్తానన్నా చేసుకోనని మూర్తి అనటము నాకు తెలుసు.

రావుబహద్దూర్ రాఘవరావ్‌గారు తన 50 ఎకరాల మాగాణీ. 20 ఎకరాల మెట్ట, ఇంకా కంపెనీలలోని షేర్లు అన్నీ యిస్తాను. తను పెంచుకున్న కూతురు రమణిని చేసుకుంటే, అని అన్నా వీడు కనీసం ఆ అమ్మాయి చూడటానికి కూడా వొప్పుకోలేదు. ఫోటో చూసే వద్దనేశాడు.

యిలా ఎన్నో సంబంధాలు రావడము తెలుసు. వీడు వద్దనడము తెలుసు. వీడు బెంగుళూర్‌లో వాళ్ళ షాపు జనరల్ మేనేజర్ చెల్లెలుతో “కపాలి” “కల్పన” థియేటర్లలో కనబడ్డాడని మా ప్రకాశం చెప్పినపుడు, ఓహో వీడు ఆ పేద అమ్మాయిని చేసుకోవడానికేమో వీడు ఎవర్నీ చేసుకోనన్నది అని అనుకున్నాము. అదే మాట వాడు మా రవి బారసాలకు వచ్చినపుడు అంటె అబ్బే! అలాంటిదేం లేదురా మన తెలుగు పిల్లనే చేసుకోవాలని వుందన్నాడు మరి.

వచ్చిన సంబంధాల పెళ్ళికూతుళ్ళ ఫోటోలు చూచేవాడు. చిత్రమేమిటంటె ఆ ఫోటోలను చూచేటప్పుడు క్షణము కళ్ళుమూసుకుని ఆలోచించి ఎందుకో మరి వద్దనేసేవాడు. వాడి మనస్సులో ఏముందో మరి!

చూస్తుండగానే నేను రమ. రవిలకు తండ్రినయ్యాను. గోపాలం ఎన్ని ప్రయత్నాలు చేసినా వాడి ప్రయత్నాలు ఏవీ ఫలించలేదు. ఈ దిగులుతో మనిషి సగం అయ్యాడు. మూర్తి అలానే వున్నాడు ఈ నాలుగేళ్లు. బ్రహ్మచర్యానికి స్వస్తి చెప్పకుండా. యిలా వుండగానే నిజం అనుకోలేని నిజం చెప్పేడు గోపాలం ఈ రోజు. నిజంగా యిన్నాళ్ళకు వాడి ప్రయత్నాలు ఫలించినందుకు ఎంతో సంతోషించాను.

“ఏమిటి యివాళ నిద్రపోయే ఆలోచన లేదులా వుందే చూస్తుంటె పన్నెండయింది తెలుసా”...రాధ వార్నింగ్.

## మేనరికం

మెల్లిగా ఆలోచనం వచ్చి టేబిల్ క్రింద పెట్టి నిద్రలోకి జారాను.

* * *

ఒకరోజు సిటీలో నేను నాన్నను ఉద్దేశ్యంగా మాట్లాడవలసిన పని మీద అక్కడికి వెళ్ళాల్సి వచ్చింది. వచ్చేసరికి రాధ గుమ్మంలోనే ఎదురు వచ్చి నవ్వుతూ శుభవార్త చెప్పింది.

'మంజుల పెళ్ళికి నిశ్చయించేశారు. రేపు వచ్చేనెల 15 వ తారీఖునట వాళ్ళ అమ్మగారు చెప్పారు' అంటే యింకా నాకు పెళ్ళి రోజులు వుందన్నమాట అనుకుని.

"వెరీ గుడ్ అన్నాను ... కానీ ఇదివరకేమో అని యింకా నమ్మలేని స్థితిలో వున్నాను. మళ్ళీ అంది రాధ


## కాయకల్ప చికిత్స

●

హృదయము ఊపిరి తిత్తులు పైత్యకోశము పూర్తిగా శిధిలము కాకుంటే, రోగి తిరిగే స్థితిలో వుంటే ఈ చికిత్స పొందవచ్చును 3 లేక 4 మాసములలో ఈ చికిత్సవల్ల దేహములో వున్న అన్ని వ్యాధులు నివారణమగుటయేగాక సగము వయస్సు కలిసివచ్చును అనగా 60 సంవత్సరములవారు ఈ చికిత్స పొందిన 30 సంవత్సరముల ప్రాయములో వారికి వున్న యవ్వనము కలుగును. ఇంగ్లీషు. ఆయుర్వేద. యునాని. హోమియోపతి. ప్రకృతి వైద్యములవల్ల సాధ్యముకాని అన్ని వ్యాధులు నివారణమగును వివరములు కోరువారు పోస్టు ఖర్చులకు రు. 1-50 M. O. పంపవలయును.

●

శ్రీ యోగాశ్రమము

పెద వాల్తేరు

విశాఖపట్టణము—3


"మీరు నమ్మలేకపోతున్నారు కదూ! మీ మూర్తి మంజులను చేసుకుంటున్నాడంటే నేనూ మొదట నమ్మలేకపోయాను. లగ్నపత్రిక వేసే ప్పుడు స్వయంగా చూశాను. ప్రింటింగ్ కిచ్చారు కూడా శుభలేఖలకి."

అలాగా అన్నట్లు చూశాను బూటు విప్పుకుంటూ ..

"ఎంత అదృష్టవంతురాలండీ మంజుల. నేనెప్పుడో చెప్పాను ఆ అమ్మాయి కళ్ళే లక్షలు ఖరీదు చేస్తాయని. అబ్బ! ఎంత బాగుంటాయో ఆ కళ్ళు" అన్నది రాధ

వీటికి నాకేమీ ప్రత్యేకత కనిపించలేదు మంజులలో. మనవాళ్ళు మాత్రం మంచిదని తెలుసు రాధకు తెలుసు. అమ్మకు తెలుసు అమ్మ ఎప్పుడూ అంటుంది కూడా అంత మంచిమనసు అమ్మాయికి మంచి వరుడు వస్తాడని ..

పదిహేను రోజుల తర్వాత గోపాలంనుంచి మూర్తి నుంచి శుభలేఖలు, కుటుంబసమేతంగా తప్పకుండా రావాలి అని స్పెషల్ లెటర్సు వచ్చాయి. "ఒరేయ్ రాజా,

ఆ రోజు భాగ్యనగరాన చెప్పేను కదూ! మా మంజుల పెళ్ళి అని ఆ రోజు ఈరోజుకు సరిగ్గా సరిగా ఎనిమిది రోజులు ఉంది. నీవు. రాధా అంతా రావాలని వేరే వ్రాయాలా! మూర్తి కూడా రావాలని వుండి వుండాలి ఈ పాటికి. ఆ రోజు మంజుల పెళ్ళి మూర్తితో అన్నపుడు నీ కళ్ళలో కనపడిన ఆశ్చర్యం కన్నా. మూర్తి మంజులను చేసుకుంటూ వున్నప్పుడు నేను నీ కన్నా ఎక్కువ ఆశ్చర్యపోయాను నిజం.

ఆ రోజు రాష్ట్రపతి రోడ్ లో మూర్తి కారులో నుంచి కనపడినపుడు అంతమందిలో ఒక వి. ఐ. పి లాగ కనపడ్డాడు పదిమందిలో వున్నాడు కదా అని పలకరించకుండా రెండడుగులు వేశానో లేదో వెనకనుంచి "గోపి" అంటూ చప్పట్లు కొడుతూ పిలిచాడు. కాలం తెచ్చిన మార్పు ఆస్తి తెచ్చిన హోదా ఏమీ మార్చలేదు వాడిని. వాడు గోపి అని పిలవడము మునుపు కాలేజీలో వచ్చి కాలేజీకి పిలిచే తీరుకు తేడా ఏమీ లేదు రాజా! వాడు దగ్గరగా వచ్చి "అత్తయ్యగార్ని చూసి చాలా రోజులు అయింది చూడాలి ఇంటికి పద" అన్నాడు.

నా ఆశ్చర్యాన్ని ఎలా అర్థం చేసుకున్నాడో మరి

సారీ రా! ఈ మధ్య క్రొత్తగా ఒక ఫ్యాక్టరీ ఓపెన్ చేసే హడావిడిలో బిజీగా వున్నాను అందుకని కలవలేకపోయాను అన్నాడు.

ఫర్వాలేదు అన్నట్లు నవ్వాను...

పాతిక కుటుంబాల మధ్య వున్న రెండు గదుల పోర్షన్ పొంతన పొడుగాటి కారు వచ్చి ఆగింది.

దిగరా అని మూర్తే అన్నాడు. ఎన్నడూ లేంది నేను చిన్నతనంగా ఫీల్ అయ్యాను.

అమ్మ క్షణం వింతగా చూసి "మూర్తివి కదూ" అంది. నవ్వుతూ పాండు నేసిన పరచిన మాసిన మంచం మీద కూర్చుంటూ

"అవునండి .. జ్ఞాపకం వున్నానే" అన్నాడు నవ్వుతూ.

మంజుల ఎక్కడినుంచో కాఫీ ఏర్పాటు చేసింది

"పెళ్ళైందా బాబు" అని అమ్మ అడిగింది.

"లేదండీ .. ఇంకా ఆ ఘడియ రాలేదు" అన్నాడు మూర్తి నవ్వుతూ ..

"సరియైన కాదు లేనే .. అనుకున్న రేటు పలకలేదేమో" అన్నాను జోక్ గా!

కాని మూర్తి నుంచి రిప్లై లేదు దేనికో తదేకంగా కిటికీలోంచి చూస్తున్నాడు. నేను మూర్తిని మళ్ళీ పిలిచాను కొంచెం గట్టిగా!

వులిక్కిపడి పిలిచావా అన్నాడు మూర్తి..

"అవును బాబూ వున్నట్లుండి అటువేపు చూస్తుండిపోతే పిలిచాడు అంది అమ్మ.

ఏమిటి దీనింత యింటరెస్టింగ్ చేసింపని నేను కిటికీకు దగ్గరగా వెళ్ళాను. మంజుల పూలు మాలకడుతూ పక్కింటి నిండీ అమ్మాయితో ఏదో మాట్లాడుతోంది.

క్షణం తరువాత మూర్తి కూడా కిటికీ దగ్గరకు వచ్చాడు...

"ఒరేయ్ గోపీ ఆ అమ్మాయి..." ప్రశ్నార్థకంగా అడిగాడు.

అప్పటికి మమ్మల్ని చూసి పంజాబీ డ్రెస్ అమ్మాయి వెళ్ళిపోయింది. మంజుల తలవంచుకుని లోపలకు వస్తోంది

"ఎవరు అనేనా అడిగింది" అన్నాను.

అవునన్నట్లు తలవూపేడు మూర్తి.

"మా మంజులరా ...... గుర్తుపట్టలేదా!"

నమ్మలేనట్లు చూశాడు మూర్తి.

"అవును బాబు మా అమ్మాయే ..... చిన్నప్పుడు చూసిన పిల్లే... గుర్తుపట్టలేకపోయావా' అంది అమ్మ...

తర్వాత పది నిముషాలుండి వెళ్ళిపోయాడు మూర్తి...

మూడో రోజున ఆఫీసుకు ఫోను చేశాడు మూర్తి. నాతో మాట్లాడాలని. ఆఫీసు వదిలాక బయట వెయిట్ చేస్తుండమని చెప్పాడు. సరేనని చెప్పాను. వాడు మాట్లాడ దలచిందేమిటో తెలియక పోయినా. ఫోన్ పెట్టాక అనిపించింది నేనే వచ్చి ఎక్కడైనా కలుస్తానంటే బాగుండేదేమోనని. ఎందుకో వీడు ఫోన్ చేసింది. ఏ విషయం వీడు మాట్లాడేది నాతో అనుకుంటుండగా ప్రొద్దున అన్నం పెడుతూ మంజుల అన్న మాటలు జ్ఞాపకం వచ్చాయి ..

"అన్నయ్యా! మీ ఫ్రెండ్ మంచివాడేనా!" అంది మంజుల.

ఎవరు గురించే!" అన్నాను నేను.

"అదే మొన్న కారులో రాలేదూ! ఆయనే"

"మూర్తి గురించా అన్నాను నేను.

"అవును ఆయనే ఈ రెండు రోజులలో దాదాపు అరుసార్లు కనిపించారు కనిపించినపుడల్లా చిత్రంగా చూస్తాడు. అమ్మతో చెప్తే...

అతను ఇటు వేపు కు ఎందుకు వస్తాడు. ఇతను ఎవరో లే అంది మంజుల అన్నది వెఱ్ఱివేస్తూ.

"నీవు మాత్రం మూర్తే నంటావా" అన్నాను.

"అవును అన్నయ్యా!...మొన్న నువ్వు, అమ్మ వుండగానే ఎలా చూడాడో గుర్తులేదూ." అంది మంజుల.

"అలాగా" అని వచ్చేశాను.

అంతా ఆలోచించు తుండగానే అయిపోయింది. అన్నీ పర్చేసి బయటకు రాగానే మూర్తి కారుతలుపు తెరిచి ఎక్కమన్నట్టుగా నవ్వాడు.

కారు మెల్లిగా పబ్లిక్ గార్డెన్ వేపు సాగింది. కారును లాక్ చేసి యిద్దరమూ లోపలకు వచ్చాము. ఎవరూ లేని చోట కూర్చున్నాం.

"నీతో మాట్లాడాలి" అన్నాడు మూర్తి.

"ఏమిటో" అన్నట్లు చూశాను.

"ఒరేయ్.సూటిగా చెప్తున్నాను...చెప్తున్నాను అనేకం చేసిన్ను నేను ఒకటి అడగాలని వచ్చాను. ఇందులో అది కావనగూడను అనేదేమి లేదు కాని నీవు అవునంటె ప్రపంచంలో నా అంత అదృష్టవంతుడు వుండడు" అన్నాడు మూర్తి.

ఆశ్చర్యపోతూనే "నా అంగీకారము నీకు అదృష్టమౌతుందంటే నమ్ముతాననుకున్నావా! సరే చెప్పు అదేమిటో..." అన్నాను నేను.

"మీ మంజులను వివాహము చేసుకోవాలని వుంది. గోపీ యిందులో బలవంతమేమీ లేదు. తరువాత మీరువున్న స్థితిచూసి జాలిపడి చేసుకుంటున్నానని అనుకోకు. నేను హృదయపూర్వకంగా చేసుకోదల్చాను. మీ అమ్మగారు. మంజుల అంగీకరించినప్పుడే నేను వివాహము చేసుకుంటాను. మరలా చెప్తున్నాను బలవంతమేమీ లేదు. కాని మీరందరూ ఒప్పుకుంటే నేను చాలా అదృష్టవంతుడిని." అన్నాడు మూర్తి.

అసలు ముందు మాటవిని ఈ లోకంలో లేని నేను వెంటనే జవాబు యివ్వలేకపోయాను. ఎందుకో నీకు తెలుసు. మంజుల వివాహ విషయంలో నా ప్రయత్నాలన్నీ నీకు తెలుసు.

మెల్లిగా తేరుకుని "నిజంగానేనా" అని మాత్రం అడుగగలిగాను. "నిజంగా ఇదే నిజమైతే నాకేమీ అభ్యంతరం లేదు. పద అమ్మతో మాట్లాడుదాము." అన్నాను.

"ఒరేయ్ అలా కాదు... నువ్వు, అమ్మగారు మంజుల అందరూ కలసి ఆలోచించుకుని మీ నిర్ణయాన్ని ఫోన్ చేసి చెప్పు" అని అన్నాడు

...సరే మా నిర్ణయమేమిటో నీకు తెలుసు. నిజంగా నాకైతే యింకా ఆశ్చర్యంగానే వుంది. మంజులని మూర్తి ఎందుకని ఏరికోరి చేసుకుంటున్నాడో, అమ్మకు కూడా!

మరి రాధ పిల్లలు అందరూ తప్పక రావాలి

వుంటా మరి

నీ

గోపాలం....

వుత్తరం మడచి పక్కనుంచాను.

సరే మూర్తి రాధను పిల్లలను తప్పక తీసుకు రావాలి అంటూ రాశాడు.

పెళ్ళికి వెళ్ళి వచ్చినా ఎక్కడైతే మంజులని మూర్తి ఎందుకు పెళ్ళి చేసుకున్నాడో అర్థం కాలేదు. అది సమస్యగానే మిగిలిపోయింది. మంజులను పెళ్ళికూతురుగా చూడగానే పెళ్ళి కళ అనుకున్నాను.

ఈ సారి వ్యాపార రీత్యా బెంగుళూరు వెళ్ళాల్సి వచ్చింది. మూర్తి ఇంటికి వెళ్ళి చూడాలని అనుకున్నాను. కంపార్ట్‌మెంట్ లోంచి దిగగానే మూర్తి బోగీలు వెదుకుతూ కనపడ్డాడు.

"ఒరేయ్‌మూర్తి" అని పిలిచాను. "వచ్చావా" అంటూ దగ్గరకు వస్తూ "చెప్పా పెట్టాకుండా వచ్చావే" అన్నాడు.

సమాధానంగా నవ్వాను.

"ఈ ట్రెయిన్‌కు మంజుల అమ్మగారు వస్తానన్నారు. అందుకని రిసీవ్ చేసుకుదామని వచ్చారా! రా వెదుకుదాం: "అని డ్రైవర్ ఈ సామాన్లు తీసుకుని కార్లో పెట్టు అన్నాడు.

పది నిముషాలు వెదికినా గోపీవాళ్ళ అమ్మగారు కనుపించలేదు. ట్రెయిన్ అంతా గాలి చూసి చివరకు బయటకు వచ్చేశాము.

"అదె. మంజుల" అన్నాడు మూర్తి ఆశ్చర్యంగా!

వయ్యారంగా కారు తలుపుతీసుకుని స్టీరింగు ముందునుంచి లేచివస్తో, చి.. వాలుజడ. చెవి మెడతో. నేటిచీరెకట్టె ఆ మంజులేనా ఈ మంజుల అనిపించింది ఆ క్షణం.

"మంజులంటే ఆశ్చర్యంగా వుందికదూ! అన్నెళ్లలో అన్నీ నేర్చుకుంది. చివరకు మొన్న క్రొత్తగావచ్చిన బెంజ్ నుకూడా నడుపుతోంది అన్నాడు నా ఆశ్చర్యాన్ని గమనించినట్టు ..

నవ్వుతూచి "హల్లో! బాగున్నారా" అంది పలకరింపుగా మెడలో రవ్వలనెక్లెస్ తళతళ మెరుస్తుండగా.

క్షణం తర్వాతగాని సమాధానంగా నవ్వలేకపోయాను.

"అమ్మ రేపువస్తుందటండి! మీరటువెళ్ళగానే అన్నయ్య యిచ్చిన టెలిగ్రామ్ అందింది... అందుకని నేను బయదేరి వచ్చేశాను. మాఅమ్మ కనపడకపోతే గాబరాపడిపోతారని..." అంది మకారంగా నవ్వుతూ మంజుల మూర్తితో...

బెంగుళూరు వాతావరణానికి మంజుల కాస్త తెల్లబడినట్లనిపించింది

చూస్తుండగానే మూర్తి అమెచుట్టూ చేయి వేసి "గాబరాపడకు డియర్ షేరీ" అన్నాడు.

ఆక్షణాన నీవు మా మూర్తేనా అని పించింది...

అంతలో నా పార్ట్‌నర్ రాఘవ వచ్చాడు, అతనితో పనివుందని చెప్పి వాళ్ళయింటికి సాయంత్రం తప్పక వస్తానని చెప్పి నా సామాన్లు తీసుకుని వచ్చేశాను మా రాఘవతో కలిసి...

సాయంత్రం రాఘవ కారులో మూర్తివాళ్ళ యింటికి వెళ్ళాను. ఎవరా అన్నట్లు చూస్తున్న వాళ్ళ నౌకరును "మూర్తి ఉన్నాడా" అని అడిగాను.

"అయ్యగారు పైనఉన్నారు.... కూర్చోండి సార్... పిలుచుకువస్తాను అని నన్నుసోఫాలో కూర్చోపెట్టి పైకి వెళ్ళాడు వాడు.

నలుపు తెలుపు పాలరాళ్ళతో హాలు, సింపుగాలి బాగుంది దూరంగా రెండు లైఫ్‌సైజు వర్ణచిత్రాలు వున్నాయి. ఎవరో ఆర్టిస్ట్ చేత గీయించి పెట్టున్నారు. అందులో ఒకఫోటో ఒక పాతికేండ్ల యువతిది. అమెనిఎక్కడో చూసినట్లు గుర్తు. పోలికలు బాగాజ్ఞాపకం వస్తున్నాయి కాని మనిషిమాత్రం జ్ఞాపకం రావటంలేదు. మరీ వ్యాపారంలోకి వచ్చాక బయట విషయాలు జ్ఞాపకం ఉండటంలేదు ... ఆ పోలికలమనిషి నకు బాగా తెలుసునని పించింది. ఆ రెండో ఫోటో మూర్తి నాన్నగారిది. అది గుర్తుపట్ట గలిగాను. రెండోదే గుర్తు పట్టలేకపోతున్నాను. ఎంత ఆలోచించినా! వాళ్ళ నాన్న ఫోటో ప్రక్కన ఉంది కాబట్టి అది వాళ్ళ అమ్మ గారిదేమో అనిపించింది. అయినా అయి వుండవచ్చు. వాడు పరిచయమయే సరికే వాడికి అమె కరువైనది. అమెను చూచే అవకాశమే లేదుమాకు .. ఎవరో బాగా పరిచయమున్న మనిషి పోలికలు బాగా కనిపిస్తున్నాయి మరి ..

చూపు తప్పుకుని వెనకకు తిరిగాను.

మంజుల మూర్తి కలిసి మెట్లు దిగుతున్నారు.

"ఏమిటిరా అంతదీర్ఘంగా చూస్తున్నావు ఫోటోలని" అన్నాడు దగ్గరగా వచ్చి. అమెఫోటో ఒకసారిచూసి వెనకకు తిరుగుతూ

"అమె ఎవరురా.... ఎక్కడో చూసినట్లు గుర్తు. కాని మనిషే బాగా జ్ఞాపకం రావటం ...... వెనకకు తిరిగిన వాణ్ణి అలాగే చూస్తుండిపోయాను.

కొంచెందూరంలో మంజుల కుడికాలు కాస్త మడిచి, కాస్త తలవంచుకుని ఓరగా చూస్తూ కనిపించింది. అదేభంగిమ ఆ ఫోటోలోని ఆమెదికూడా తెలిసిపోయింది. ఆ ఫోటో మంజులదన్నమాట మరి మూర్తి నాన్నగారి ఫోటో ప్రక్కన వుందెమిటా! అని అనుకుంటుండగానే

"అంతగా ఆలోచించే దేమిటిరా! రాజా... అది నేను చిన్నతనంలోనే పోగొట్టుకున్న ప్రేమమయి మా అమ్మదిరా! "అంటున్నాడు మూర్తి...

ఇంకేమి నాకు వినపడలేదు. మెల్లి మెల్లిగా మబ్బులు విడిపోయినట్లు నా అనుమానం తీరిపోయింది. ఇన్నాళ్ళకు అర్థమయింది. మూర్తి మంజులను ఎందుకు ఏరికోరి చేసుకున్నదీనూ ఇదిఒక రకంగా మేనరికమేమో అని అనిపించింది. ●